# ఆర్తి

పి. పూర్ణచంద్ర రావు

'ఎందుకంతగా ప్రేమిస్తున్నాను?' ఇది నా మనసుకి నిత్య సమస్య. "ఏం చూసి వెంటపడుతున్నాడు"? ఇది మా చుట్టూ వున్న కొంతమందిని కలవరపెడుతున్న విషయం. ఆమెలో అందం ఉందా? ఉహూ... మత్తెక్కించే అవయవాల సొంపు ఉందా... ప్చ్. మరింక ఉన్నదేమిటి? ఆప్యాయత అంటాను.

ఆ అమ్మాయిని వాంఛిస్తున్నాను అనే పచ్చి నిజానికి ఇది సభ్యతారూపక ఆత్మవంచనా? అని నేననుకోను. ఎందుకంటే అందానికి ఆకర్షణ ఉంటుంది, కాని ఆప్యాయత ఉండదు

నరాల తిమ్మిరికి ప్రేమ అని దొంగపేరు పెట్టుకొని బ్రతుకుతున్నానంటారా ?...అది కామించడం గదా అంటే అందాన్ని చూసి వదలకుండా ఎంగిలి చేసి కోరికి పారెయ్యడం...అది కాదు నేను కోరేది...ప్రేమ కేవలం ప్రేమ మాత్రమే.

ఆ అమ్మాయికి ఎత్తు గుండెలు లేవు. దొంగ చూపులు లేవు. మగ వెధవల్ని పల్టీ కొట్టించే టక్కుటమారాలు లేవు...ఇంద్ర నీలాల మణులు కావు ఆమె కురులు... అవి వెండి వెన్నెల దారాలు. ఆమె కళ్ళ నిండా కారుణ్యం ఉంది. తనను ప్రేమించే వారి కోసం తపించడం కోసం వర్షించే మేఘాలలా ఉంటాయి ఆమె కళ్ళు.

ఆమె నడక హంస నడక కాదు. అయినా అద్దమైన పక్షి నడకలతోనూ ఆమె నడకను పోల్చను. ఆమె యువరాణి కాదు. రేరాణి అసలే కాదు...పరాయి స్త్రీలని తల్లిగానో, చెల్లిగానో భావించని మగరాయుళ్ళు కూడా ఆమె గురించి ఏమీ అనుకోరు.

వాళ్ళు అనుకునేదల్లా నా గురించే..."వాడి కేదో వెర్రి ఆమె వెంట పడ్డాడు" అని.

ఏడేళ్ళ క్రితం నేనో పెద్ద పొరపాటు చేసాను. పెళ్ళి చేసుకోవడం కాదు. ఈ అమ్మాయిని చూడగానే ప్రేమించాను. "అంతేలే...పెళ్ళాన్ని తప్ప ప్రతి ఆడదాన్ని మగాళ్ళు ప్రేమిస్తూనే ఉంటారు," అనకండి. ఓ పది నిముషాలు రెచ్చగొట్టి ఉక్కిరి బిక్కిరి చేసే సంధానం కంటే బ్రతుకంతా నిలకడగా నిలబడే అనురాగ భావన ఎవరికి కావాలి? "నాలాంటి పిచ్చి వాడికి తప్ప" అని మీరే అంటారని తెలుసు.

"అంటే నాకు చెడ్డ తలంపులు రావా అంటే ఖచ్చితంగా చెప్పగలను...వస్తాయని




నాకు ఆకలి సమస్య, చీకటి సమస్య రెండు భరించ లేని కష్టాలు. కాని ఆమె పట్ల నేను పశువుని కాలేను. ఒక శిశువుని మాత్రమే. నాకే గనుక వయసు మార్చిడి విద్య వచ్చి ఉంటే ఆమె ఒడిలో పాపగా ఊయల లూగే వాణ్ని. ఈ రోజుకి కూడా ఆమెను కనీసం ఒక మారైనా చూస్తే గాని నా దిన చర్య పూర్తి కాదు. మార్గం మధ్యలో తారస పడి నప్పుడు మాట్లాడదామా అంటే నా హృదయం నాకన్నా ముందే గొంతులో తిష్ట వేసుకుని కూర్చుంటుంది... ఆమె చేతితో ముద్దలు తినాలని...ఆమె ఒడిలో సేద తీరాలని...ఎన్నెన్నో కోర్కెలు...

అపుడెపుడో భయానికి, భీ తా వ హా నికి మధ్య గురై మనసు విలవిల్లాడితే శైత్యోపచారం లాంటి ఆమె వాక్కులు నా మీద అమృత వర్షం కురిపి చాయి.

అలనాడెన్నడో నా ప్రాణం ఉండాలా పోవాలా అన్న సందిగ్ధంలో ఆస్పత్రి బెడ్ మీంచి ఆక్రందించి నప్పుడు సపర్యలు చేసిన నర్స్ మొహంలో ఆమె కనిపించింది,

ఎప్పుడైనా, ఎవరైనా ఊహల గాజు భవనంలో విహరిస్తున్న నాపై ద్వేషాల రాళ్ల

కువ్వి రక్తం చిందేలా చేసినప్పుడు... నా రక్తం తుడిచిన అశ్వనీ దేవత అమృత హస్తం ఆమెదే.

అర్థం లేని భయాలు ఆవహించి మన శాంతి కరువై శ్రీనివాసుణ్ని దర్శిస్తే అక్కడ విగ్రహంలో కనిపించింది ఆమె మూర్తి మాత్రమే.

నేను స్త్రీనై పుట్టి ఉంటే ఆమె పట్ల నా వాత్సల్యం నా గుండెలని చేపుతుంది. నా తనువు నంతా ఆమె సేవలో వినియోగించే వాణ్ని.

ఇలా ఆమె గురించిన ఊహలు... ఊహలు పుంఖాను పుంఖాలుగా వెలువడి ఉవ్వెత్తున లేచి పడి ఒడ్డుకి చేరీ చేరక ముందే విరిగి పడే తరంగాలు... ఆమె నాది అనున్నప్పు డల్లా, నా హృదయం, మనస్సు, నరాలు, సత్యాగ్రహం చేస్తాయి... ఇటువంటి ప్రేమ కథలు పనికి రావు... బయట పడని భావాల్లా హృదయంలో పుట్టి, మెదడు సమ్మెట పోట్లు తింటూ నా అశక్తతకి అశ్రువులుగా మారేందుకు కన్నుల్లో నిలబడు తున్నాయి.

ఆమెను నేను అనంతంగా ప్రేమిస్తు న్నాను. కాలానికి ఎదురీది మరీ ప్రేమిస్తు న్నాను. నా మాటల్ని నా వయస్సు నమ్మ నివ్వదు. ఆమె సన్నిధి నన్ను వంటరిగా నిలువ నివ్వదు

నా వయసుకి కామం కావాలి. నా మనసుకి ప్రేమ కావాలి. రెండింటిని పొందా లంటే ఎలా సాధ్యం? ఎదిగిన మనిషి ఊహల రూపకల్పనకి భార్య ఆలంబనగా నిలబడు తుంది. ఎదగని మనిషి కెలా ?

మరో స్త్రీని ప్రేమించానంటే... అందునా నిష్కామంగా అంటే ఎవరూ నమ్మరు. అయినా ఫర్వాలేదు. ఆమెను అనుసరిస్తూ వయసుకీ, సొగసుకి అతీతమైన అనురాగం పెంచుకొంటున్నాను. ఈ ప్రయాణంలో అలసినా... ఆ అలసట ఆమె ఒడిలోనే తీర్చు కోవాలి... నిజంగా మృత్యువు ఎంత సుఖదాయిని... మనల్ని గురించి సమాజం పట్టించుకో కుండా చేస్తుంది...

"నువ్వు మమ్మల్ని మోసం చెయ్యలేవు. నీ వేదో దుర్బుద్ధితో ఆమె చెంత చేరుతు న్నావు" అని మీరన్నా,

"నీ మగ బుద్ధి నాకు తెలియనిది కాదు. నీవు పశువ్వు కాకు... జాగ్రత్త" అని ఆమె హెచ్చరించినా

మీ అందరికి నేను చెప్పదల్చుకొన్నది, మీకూ, ఆమెకీ తెలియనిది ఒక్కటే సత్యం.

ఆమె అచ్చం... ఏడేళ్ళ క్రితం చని పోయిన మా అమ్మలా ముమ్మూర్తులా ఉంటుంది.


పెద్దలకే కాదు

ప్రజాతంత్ర

పిల్లలకు కూడా

1976 జాతీయ ఫిలిమ్ అవార్డులకు ఎంట్రీలను పంపవలసిందిగా ప్రకటన వెలువడింది. 1977లో నిర్మించబడిన చిత్రాలకు బహుమతులు యిచ్చేనాటికి జాతీయ అవార్డులు స్థాపించి ఇరవై అయిదు సంవత్సరాలు పూర్తవుతాయి. జాతీయ బహుమతుల ఉత్సవం 1954లో, 1953లో నిర్మించబడిన చిత్రాలలో ఉత్తమ చిత్రాలకు బహుమతులివ్వడంతో ప్రారంభమైంది.

జాతీయ స్థాయిలో జరిగే ఈ ఉత్తమ చిత్రాల ఎన్నిక స్వభావమేమిటి? ఒక సంవత్సరంలో నిర్మించబడిన సినీమా లన్నింటినీ అవార్డుల న్యాయనిర్ణాయక సంఘం పరిగణనలోకి తీసుకొంటున్నదా? చలన చిత్ర నిర్మాణంలోని అన్ని శాఖలనూ అవార్డుల కమిటీ గుర్తించిందా? అవార్డులు యిచ్చే పద్ధతి యేమిటి?

ఈ ప్రశ్నలకు చాలా మందికి సమాధానాలు తెలియవు.

దేశంలో ఈ సంవత్సరం నిర్మించబడిన చిత్రాలకు అవార్డులు - అని కాక, ఈ సంవత్సరం పోటీకి వచ్చిన చిత్రాలకు అవార్డులు అనే పద్ధతిని జాతీయ సినీమా అవార్డుల కమిటీ అనుసరిస్తోంది. ఇది చాలా లోపభూయిష్టమైన విధానమని చూడగానే తెలుస్తోంది. నిర్మాత తన చిత్రాన్ని, ఎంట్రీఫీజు చెల్లించి, యితర నిబంధనలు పాటించి కమిటీకి హాజరుపరుచుకుంటేనే, సభ్యులు ఆ చిత్రాన్ని చూస్తారు. నిర్మాతకి ఈ అవార్డుల పట్ల ఆసక్తిలేకపోయినా, ఆశ లేకపోయినా ఆ చిత్రం పోటీకి రాదు. అంటే, ఆ చిత్రంలో నటించిన నటీనటులు, పనిచేసిన సాంకేతిక నిపుణులూ, తమ ప్రతిభకి జాతీయ స్థాయి గుర్తింపు పొందే అవకాశాన్ని పోగొట్టుకొంటున్నారన్నమాట. ఉదాహరణకి పోయిన సంవత్సరం అవార్డులనే తీసుకుందాం. 1975 లో భారతదేశంలో సుమారు 460 సినీమాలు నిర్మించబడితే,

# లోపభూయిష్టమైన జాతీయ అవార్డుల విధానం!